# ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.

పత్రికా ప్రకటన. తేదీ.01.07.2025.

**మైనర్ బాలికకు మాయమాటలతో గర్భవతిని చేసిన కేసులో నిందితుడికి 20 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష మరియు 15000 వేల రూపాయలు జరిమానా విధించిన పోక్సో కోర్ట్ జడ్జ్ శ్రీమతి వి. భవాని గారు.**

ఇబ్రహీంపట్నం పోలీసు స్టేషన్ పరిదిలో ఫిర్యాది తన కుటుంబంతో కలిసి జీవిస్తున్నట్లు, ఫిర్యాది భర్త అనారోగ్య కారణంతో చనిపోయినట్లు అప్పటి నుండి ఫిర్యాది, ఆమె కుమారుడు, కూతురు మైనర్ బాలికతో కలిసి జీవిస్తున్నట్లు, ఆమె హోటల్ లో పని చేస్తున్నట్లు, ఈ క్రమంలో కొద్దిరోజుల నుండి సదరు బాలికకు నెలసరి రావడంలేదని హాస్పిటల్ లో చూపించగా గర్భవతి అని చెప్పినట్లు, వెంటనే బాలికను అడుగగా 10 చదివే సమయంలో ఆటో డ్రైవర్ అయిన యడవల్లి కార్తిక్ (36 సం) వ్యక్తి పరిచయమైనట్లు, ప్రేమిస్తున్నాను పెళ్లి చేసుకుంటాను అని మాయమాటలు చెప్పి ఇంటిలో ఎవ్వరూ లేని సమయంలో బలవంతంగా కలిసినట్లు, చెప్పగా ఫిర్యాది అతన్ని పిలిపించి అడుగగా బాబు పుట్టాకా ఇంట్లో చెప్పి ఒప్పిస్తాను అని ఫిర్యాదికి చెప్పినట్లు, విజయవాడ లో ఒక ప్రయివేట్ హాస్పిటల్ లో చికిత్స చేయించినట్లు బాబు పుట్టిన తరువాత అడిగితే ఫోన్ స్విచ్ ఆఫ్ చేసినట్లు, అతని గురించి విచారించాగా అతనికి అప్పటికే పెళ్లి అయ్యిందని తెలిసినట్లు కావున నమ్మించి బాలికను గర్భవతిని చేసి మోసం చేసిన వ్యక్తి పై తగు చర్య తీసుకోవాలని ఇచ్చిన ఫిర్యాదుపై ఇబ్రహీంపట్నం పోలీసు వారు క్రైమ్ నెంబర్ **823/2023** U/s 376(2)(N) IPC & sec 6 of POCSO act and sec 3(2)(v) SC,ST act గా కేసు నమోదు చేసి ధర్యాప్తు ప్రారంభించిన్నారు.

అప్పటి పశ్చిమ ఏ.సి.పి. శ్రీ హనుమంతరావు గారు ధర్యాప్తు చేసి ది **09.11.2023** తేదీన నిందితుడైన విజయవాడ ఇబ్రహీపట్నం, కొండపల్లి ఏరియాకు చెందిన యడవల్లి కార్తిక్ (36 సం) ను అదుపులోనికి తీసుకుని అరెస్ట్ చేయడం జరిగింది. అనంతరం చార్జ్ షీట్ ఫైల్ చేయడం జరిగింది.

**విచారణ అనంతరం నిందితుడు అయిన యడవల్లి కార్తిక్ (38 సం) పై నేరం ఋజువైనందున ది.01.07.2025 వ తేదీన విజయవాడ POCSO Court, జడ్జి శ్రీమతి వి.భవానీ గారు నిందితుడుకి 20 సంవత్సరాలు కఠిన కారాగార శిక్ష మరియు 15000 వేల రూపాయలు జరిమాన విధించడం జరిగింది. బాధిత బాలికకు 05 లక్షల రూపాయల నష్టపరిహారం వచ్చేలా చూడాలని డిస్ట్రిక్ట్ లీగల్ సెల్ ఆధారిటీ వారిని ఆదేశించడం జరిగింది.**

ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ **శ్రీమతి వి.కృష్ణ వేణి** గారు, సి.యమ్.ఎస్. ఇనస్పెక్టర్ శ్రీ జగదీశ్వరరావు గారు మరియు, సి.ఎమ్.యస్. సిబ్బంది పర్యవేక్షణలో 11 మంది సాక్షులను విచారించడం జరిగింది.

★ ★ ★